ISSN : 2277 - 7881 : Peer Reviewed & Refereed International Journal
IJMER, Volume 9, Issue 4(4) April- 2022
Impact Factor : 7.816, IC Value : 5.16, ISI Value : 2.286

# International Journal of Multidisciplinary Educational Research

(Social Sciences, [illegible] Commerce & Management, [illegible] Technology, Medicine [illegible] Development Studies, Law)

## INTERNATIONAL WEBINAR

### INTERNATIONAL TELUGU WOMEN DEVELOPMENT & AWARENESS

### అంతర్జాతీయ తెలుగు మహిళా చైతన్య వికాసం

**Executive Editor**
**Dr.Bashetty Latha**

*Editor-in-Chief*
**Prof. Dr. Victor Babu Koppula**
M.A.,M.A., M.Phil.,PDF.,D.Litt

**Volume 11, Issue 4(4), April 2022**

# INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH

Editor in Chief
**Dr.K.Victor Babu**

Executive Editor
**Dr.Bashetty Latha**

(Special Issue of Conference **Volume 11, Issue 4(4), April 2022**

**Published by**
Sucharitha Publications
48-12-3/7, Flat No: 302, Alekya Residency
Srinagar, Visakhapatnam – 530 016
Andhra Pradesh – India
Email: victorphilosophy@gmail.com
Website: www.ijmer.in

# విషయసూచిక


| | |
|---|---|
| 1. మహాభారతంలో సావిత్రి పాత్ర వైశిష్ట్యం - డా॥ కనుకుర్తి. ఈశ్వరమ్మ | 1 |
| 2. సాంకేతిక రంగంలో భారత మహిళ సాధికారత - డా. యస్.సునీత | 4 |
| 3. డా॥ భూతపురి శ్రీకృష్ణ భారతం - రాయలని తీర్చిదిద్దిన నాగాంబ - రేచర్ల శ్రీలక్ష్మి | 10 |
| 4. తెలుగు సాహిత్యంలో - చాటు కవయిత్రులు - డా॥ వి. మల్లికార్జున రాజు | 15 |
| 5. ఆదర్శ విలువలకు ప్రతీక దమయంతి - డా॥ బత్తుల అశోక్ కుమార్ | 20 |
| 6. కన్యాశుల్కం - స్త్రీ పాత్ర - శ్రీమతి వి. చంద్రకళ | 25 |
| 7. రివాజు తెలంగాణ కథ సంపుటి - స్త్రీ పాత్ర చిత్రణ - కళ్యాడపు శ్రావణ్ కుమార్ | 30 |
| 8. విశ్వనాథవారి "నర్తనశాల" - స్త్రీ పాత్రలు - డా॥ చుక్కా యశోద | 33 |
| 9. స్త్రీవాద సాహిత్యంలో స్త్రీల అభివృద్ధి - పరిశీలన - కె. రజిత | 37 |
| 10. విముక్త కథల్లోని సీతపాత్ర - పరిశీలన - డా॥ కె. శ్యామలాదేవి | 41 |
| 11. రాయలసీమ ముస్లిం మైనార్టీ స్త్రీల సమస్యలకు సంబంధించిన కథలు - పరిశీలన - డా. భీమినేని శివసాయి ప్రసాద్ | 44 |
| 12. వెండి మేఘంలో అన్వర్ - చక్రహరి రమణ | 49 |
| 13. దళిత కవిత్వంలో పురాణ స్త్రీల వర్ణనానైపుణ్యం - డా. రత్నశేఖర్ కట్టెపోగు | 52 |
| 14. మహాభారతంలో ఆదర్శ మహిళామణులు - కందుల సావిత్రి | 58 |
| 15. "నీలిక" కవిత - దళిత స్త్రీ సౌందర్యతత్వం - డా. గంధం అరుణ, డా. ఎ. రవీంద్రబాబు | 64 |
| 16. భారతీయ తత్వం నందు స్త్రీ ప్రాశస్త్యం - డా॥ ఆర్. అరుణాదేవి | 68 |
| 17. స్వాతంత్ర్యోద్యమ కవయిత్రీమణులు మీకు వందనం - Dr.Y.V.CH. లీలా పద్మజ | 72 |
| 18. తెలుగు సాహిత్య సమాజంలో స్త్రీల సమస్యలు - గుమ్మడిదల మురళీకృష్ణ | 74 |
| 19. స్నేహశీలి త్రిజట - జి. చంద్రకళ | 77 |
| 20. రాయలసీమ నవలలు - స్త్రీల సమస్యలు - మార్తల పవన్‌కుమార్ రెడ్డి | 81 |
| 21. కట్టమంచి రామలింగారెడ్డి రచనల్లో మహిళా పాత్రల నైతికత - డా॥ ఎల్. కస్తూరి | 85 |
| 22. ఆచార్య మహాసముద్రం దేవకి కథలు - పల్లెజీవన చిత్రణ - సిరిగిరెడ్డి గంగాదేవి | 89 |
| 23. అంటరాని వసంతం - స్త్రీపాత్రలు - డా॥ వి.శ్రీనివాసరావు | 91 |
| 24. కాకతీయ సామ్రాజ్యం - రుద్రమదేవి పాత్ర - డా॥ ధీరావత్ లక్ష్మణ్ | 93 |
| 25. ఓల్గా కథల్లో స్త్రీ పాత్రలు - డా॥ వి. కృష్ణవేణి | 95 |
| 26. కవయిత్రి మొల్ల - డా॥ ఆర్.యస్. రవికుమార్ | 100 |
| 27. బోన్సాయ్ బ్రతుకు కథలో స్త్రీ పాత్రచిత్రణ - షేక్ షావాజ్ బేగం | 104 |
| 28. ఆధునిక తెలుగు కవిత్వంలో మహిళా స్పృహ - డా. నల్లపనేని విజయలక్ష్మి | 108 |
| 29. ముస్లిం స్త్రీవాద కవిత్వం మానవతావాదం - డా. గుండిమెడ శ్రీనివాసరావు | 115 |
| 30. సామాజిక విప్లవ చైతన్యమూర్తి - సావిత్రీబాయి పూలే - యస్. విద్యాసాగం | 124 |

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

# 16. భారతీయ తత్వం నందు స్త్రీ ప్రాశస్త్యం

డా॥ ఆర్. అరుణాదేవి
సెల్ : 96034 51758
email - mahatimanupati2011@gmail.com

"ఆత్మవత్ సర్వభూతాని, మమాత్మా సర్వభూతాత్మా" – భగవద్గీత (6-29)

అని హిందూ జాతి విశ్వసించింది. తన ఆత్మ సర్వప్రాణుల ఆత్మ ఒక్కటే అన్న భావన ఈ దేశంలో అనాదిగా ఉంది.

మానవుల భావాలు అక్షరాకృతి ధరించి మొదట వేదాలలోనే కనిపించాయి. అంతటా ఉన్నది తన ఆత్మే అని, అంతటా ఉన్న ఆత్మ తనలోనూ ఉన్నదని హిందూజాతి భావించింది.

ఆత్మకు స్త్రీ అనీ, పురుషుడనీ, మృగమనీ, పక్షి అనీ ఏ భేదం లేదు. అందరిలోనూ అంతటా ఉన్న ఆత్మ ఒక్కటే.

ఈ సంసారంలో ఎవరు విధి వారు నిర్వర్తిస్తారు. పరస్పరం సహకరించుకుంటారు. ఇచ్చిపుచ్చుకొని జీవిస్తారు. వర్గపోరాటమే జీవితమనుకొంటే, అదే చరిత్ర అనుకొంటే కలసి బ్రతికే వ్యవస్థే ఏర్పడేది కాదు. ఆత్మీయత, అనురాగం, అనుబంధం సర్వప్రాణుల మధ్య ఎప్పటికీ ఉంటాయి.

జగత్తునే జగన్మాతగా భావించిన సమాజం మనది. తొలి గ్రంథమైన 'వేదాన్ని' వేదమాతగా పిలుచుకున్నాం. భూమిని 'భూమాత' అన్నాం. నీటిని 'గంగా మాత' అన్నాం. గోవును గోమాత అన్నాం. మాతృరూపి సమాజం మనది.

"మాతా పృథ్వీ పుత్రో-హం పృథివ్యాః" – అధర్వణ వేదం (63వ శ్లోకం)

ఈ నేల నా తల్లి, ఈ నేలకు నేను పుత్రుడ్ని అని భావించేట్లుగా వేదమే మనకు బోధించింది. అందుకే మనం జీవిస్తున్నా, పది మందితో కలసి నడుస్తున్నా ఈ సమాజాన్ని పుత్రరూపి సమాజంగా చెప్పుకుంటున్నాం. ఈ సృష్టినంతా మాతృరూపంగా గౌరవిస్తాం. ప్రపంచంలో తమ దేశాన్ని తల్లిగా భావించిన జాతులు అరుదు. చాలా దేశాలకు పితృభూములున్నాయే గాని, మాతృభూములు లేవు.

భూమి మీద కాలు మోపుతూనే 'పాద స్పర్శం క్షమస్వయే' అంటాడు హిందువు. అంటే నా కాళ్ళు నిన్ను తాకుతున్నాయి, క్షమించమ్మా అని అర్థం.

ఈ మాతృ భావనే కుటుంబ వ్యవస్థకు మూలాధారమయ్యింది. కుటుంబం అనేది ఒక శరీరం. ఈ శరీరంలోని సర్వాంగాలు తమ బాధ్యతను నిర్వర్తిస్తాయి. దాని వలన శరీరమనే కుటుంబం వికసిస్తుంది. ఈ కుటుంబంలో స్త్రీపురుషులకు సమాన బాధ్యతలుంటాయి. పైగా స్త్రీకి అపూర్వ గౌరవ స్థానం ఇచ్చింది మన మాతృదేశం.

"సర్వేజనాః సుఖినోభవంతు, సమస్త సన్మంగళాని భవంతు"

అనే విశ్వజనీన సిద్ధాంతాలను ఈ దేశం వ్యాపింప జేసినది. ఈ సువిశాల భావాల కారణంగానూ, మహిళ మాతృదేవతగా, భార్యగా, సోదరిగా గౌరవింపబడతున్న కారణంగాను, జీవితంలో పురుషుడు 'స్త్రీ'నే అనుసరించి నడుస్తాడని చెప్పుకోవడం జరిగింది.

"సురియో దేవి, యుష సగుం యోచ మానా మరీయ
వయోషా యత్యేతు పశ్చాత్...." – కృష్ణ యజుర్వేదంలోని మంత్రం

సూర్యుని వర్ణనకు సంబంధించినది.

లోకంలోని మనుష్యుడు స్త్రీని అనుసరించి ఎలా నడుస్తున్నాడో, అలాగే సూర్యుడు కూడా ఉషాదేవిని అనుసరించి

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL R…
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI V…
Peer Reviewed and Refereed Journal: VOLUME 11, ISSUE 4(4), A…
Online Copy of Article Publication Available (2022 Issues) www…
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-…
Scopus Review ID: A2B96D3AC…
Article Received: 2nd A…
Publication Date:10th …
Publisher: Sucharitha Publicati…
DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

నడుస్తున్నాదని ఈ మంత్రానికర్థం.

మను స్మృతిలోనూ ప్రక్షిప్తాలను తీసివేస్తే మనువు స్త్రీ గూర్చి చెప్పిన అంశాలు ఈ యుగధర్మాన్ని ప్రతిబింబిస్తాయి.

"యత్ర నార్యస్తు పూజ్యంతే – రమంతే తత్ర దేవతాః ।
యత్రైతాస్తు న పూజ్యంతే – సర్వాస్తత్రా ఫలాః క్రియాః ॥
శోచంతి జామయోమత్ర – వినశ్యత్యాశు తత్కులం ।
తస్మా దేతాః సదా పూజ్యాః – భూషణాచ్ఛాదనాశనైః ॥" – మనుస్మృతి 3-56

నారీమణులు గౌరవం పొందే స్థలంలో దేవతలు ఆనందంతో నిలుస్తారు. స్త్రీలను అగౌరవపరిచే వారికి ఏ పనులలోనూ మంచి ఫలితాలు లభించవు. ఏ వంశంలోని స్త్రీలు దుఃఖిస్తూ ఉంటారో ఆ వంశం నాశనమైపోతుంది. నిజానికి వారి సంతోషమే వంశోన్నతికి మూలం. ఎప్పుడూ వారికి అన్నం, వస్త్రం తదితర సామగ్రి అందే విధంగా వ్యవహరించాలి. అంతేగాక భార్యభర్తలు సంతుష్టాంతరంగులై ఉండాలనే ఈ ధర్మం కోరింది.

సంతుష్టో భార్యాయాభర్తా – భర్త్రా భార్యా తథైవచ ।
యస్మిన్నే వకులే నిత్యం – కళ్యాణం తత్ర వైధ్రువమ్ ॥

– భార్యాభర్తలు ఎల్లప్పుడూ సంతుష్టులై ఉండాలి. అప్పుడే వారి వంశం కల్యాణకరంగా అభివృద్ధి చెందుతుంది. ఇది నిశ్చయం. పైగా మను ఋషి – స్త్రీలు తమను తామే రక్షించుకొనే విధంగా సంసిద్ధం కావాలంటాడు మను శాస్త్రంలో.

"అరక్షితా గృహేరుద్ధాః – పురుషైరాప్త కారిభిః ।
ఆత్మాన మాత్మ నాయస్తు – రక్షేయు స్తా స్సురక్షితాః ॥"

కాపలా ఉండే వారి వల్ల, నిర్బంధంగా రక్షింపబడే గృహిణులెప్పుడూ రక్షితలు కారు. ఏ మహిళలు తమను తాము కాపాడుకొంటారో వారే చక్కగా కాపాబడిన వారవుతారు.

వేదకాలంలో స్త్రీకి సంపూర్ణ స్వాతంత్ర్యం ఉన్నది. మహాయోధులైన స్త్రీలూ ఆ కాలంలో ఉన్నారనడానికి ఈ మంత్రమే ప్రమాణం.

"చరిత్రం హి వేరి వాచ్ఛేది పర్ణమాజా
ఖేలస్య పరితక్మ్యాయామ్ ।
సద్యో జంఘా మాయసీం విశ్పలాయై
ధనేహితే, సర్తవే ప్రత్యధత్తమ్ ॥"

"విహగము వెంద్రుకల్ వలెను విస్పళ కాళ్ళు తెగంగ నాజిలో
మహిని నగస్త్య మౌని మిము మానున వేడగ నర్ధయామినిన్
బహుమతి తోడ నిన్నవగు పాదములం దవిలించి కాళ్లకున్
మహిత రణంబు జేయ నలమానిని బంపితి రశ్వి దేవతల్"

(సమూల శ్రీమదాంధ్ర ఋగ్వేద సంహిత 1-116-15)

"ఖేలుడనే అతడి భార్య పేరు విస్పళ. ఆమె యుద్ధంలో వీరోచితంగా పోరాడింది. పక్షి రెక్క తెగిన విధంగా ఆమె ఒక పాదం యుద్ధంలో ఛేదింపబడింది. ఓ అశ్వినీ దేవతలారా! అర్ధరాత్రి వేళ శత్రువులపహరించిన ధనాన్ని జయించి తేవడానికి, ఇనుముతో చేసిన పాదాన్ని మీరామె కాలికి అతికించి వెంటనే యుద్ధానికి పంపించారు".

యుద్ధంలో ఒక కాలు విరిగిపోతే ఆమె అప్పటికప్పుడు ఇనుప కాలు అమరించుకొని యుద్ధానికి వెళ్ళిందన్న మాట.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India
DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

ఇలా వేద కాలంలో మహిళ గౌరవింపబడినదనీ, అన్ని రంగాన్లోను ఆమె స్వాభిమానంతో, స్వతంత్రంగా వ్యవహరించిందని అనేక ఉదాహరణలలో మనకు సాక్ష్యాలు ఆధారాలుగా ఉన్నాయి. ఋగ్వేదంలో అనేక మంత్రాల్ని మహిళలే దర్శించినట్లు అంతర్గత సాక్ష్యాలున్నాయి. గార్గి, రోమశ, ఘోషా, విశ్వావర, ఆత్రేయి, లోపాముద్ర, వసుక్రపత్ని, ఇంద్రాణి, అపాల, శ్రద్ధ, కామాయని, వైవస్వతి, యామి, పైలమి, సూర్య, స్వస్తి, శిఖండిని, ఊర్వశి, శచి, దేవరని, ఇంద్రమాత, సర్పారాజ్ఞి, వాక్, గోధ.... తదితర పేర్లు ఋగ్వేదంలో కలవు. ఈ మహిళలందరూ దార్శనికులైన మేధావినులు. విద్య, వైద్యం, వ్యవసాయం, సాహిత్యం, కళలు, వివిధ వృత్తులు, రాజనీతి.... తదితర అనేక రంగాలలో వారి స్వయం ప్రతిభతో వెలుగొందారు. నేటి మహిళలు వారందరినీ ఆదర్శవంతంగా గ్రహించి మహిళా వికాసంను సమగ్ర పథంలో నడిపించుటకు వారిని మార్గదర్శకులుగా భావించాలి.

ఈ పురాణ కథల్లో దైవీ గుణాలున్న వారు, మానవీయ గుణాలున్న వారు, రాక్షస గుణాలున్న వారు ఎందరో కన్పిస్తారు. అలాంటి పురాణాల్లో కొందరు మహిళలను గూర్చి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

### మనసా వాచా కర్మణా – శచీదేవి

దేవేంద్రుని భార్య శచీదేవి. పంచభూతాల మీద, దివ్యశక్తులు మీద ఆధిపత్యం వహించగలడు దేవేంద్రుడు. అప్పుడప్పుడు అతడిని ఎదిరించే అసురశక్తులను తట్టుకోలేక ఓడిపోతుండేవాడు. ఒక్కోసారి మాయోపాయం వలన విజయాలు సాధిస్తుండేవాడు. భర్త విజయానికి శచీదేవి తన వంతు సహకారం అందిస్తుండేది.

మహాబలవంతుడైన రాక్షస రాజుతో భర్త ఓటమి పలవడం చూసి, దేవ గురువైన బృహస్పతిని సలహా అడిగింది శచీదేవి. శుచిగా ఉండి 'రక్ష'ను పూజించి, ఆ రక్ష రేకును భర్త చేతికి కట్టి మంగళ హారతి ఇచ్చి యుద్ధానికి పంపించమని చెప్పాడు దేవగురువు. శ్రావణపూర్ణిమ రోజున అదే విధంగా చేసింది. ఆమె శుద్ధ సంకల్పం వల్ల, రక్ష శక్తి వలన ఇంద్రుడు విజయం సాధించాడు. – భవిష్యోత్తర పురాణం

భర్త విజయానికి శచీదేవి ఆ విధంగా సహకరించి దేవేంద్ర పదవినే నిలబెట్టగల్గిన శుచివ్రత, పతివ్రత శచీదేవి. స్త్రీ తలచుకుంటే అపజయాలను విజయమార్గంలో నిలబెట్టగల శక్తి కలదిగా నిరూపించింది. తనకు నహుషుడితో కల్గిన ఆపదలను తానే స్వయంగా ఎదర్కొనగలిగింది.

శచీదేవి ప్రారంభించిన 'రక్ష' పూజ నేటికీ ప్రాధాన్యత కోల్పోలేదు. శుభానికి, ధైర్యానికి, విజయానికి సూచికగా చారిత్రాత్మకంగా ఎందరో మహిళలు యుద్ధరంగానికి వెళ్తున్న వారికి విజయం చేకూరాలని, క్షేమంగా తిరిగి రావాలని వారి ఆత్మీయులకు రక్ష కట్టి యుద్ధరంగానికి పంపించిన స్త్రీమూర్తులు మన దేశంలో కలరు. పురాణ కాలంలో శచీదేవితో ప్రారంభమైన ఈ 'రక్ష' పూజ నేటికీ ఈ ఆధునిక కాలంలో "రక్షాబంధనంగా" రూపాంతరం చెందిఉండవచ్చునేమో. వేదకాలమైనా, పురాణ కాలమైన, ఆధునిక కాలమైనా స్త్రీ, పురుషుడి విజయానికి ముందుంటుంది.

భర్తకు సహకరించడమే గాక, తనకు వచ్చిన ఆపదలను తానే ఎదుర్కొనగలిగింది. కుమార్తె జయంతిని, కుమారుడు జయంతుడ్ని చక్కగా పెంచి విద్యాబుద్ధులు చెప్పించింది. మచ్చలేని మనిషిగా వెలిగింది. స్త్రీలందరికీ ఆదర్శంగా నిలిచింది.

### పురాణ మహిళ – ఆధునిక మహిళే

ఇంద్రసేన, దేవసేన, పులోమ, ఇల, అంగీకరసి, కావేరి, ఘృతాచి, జలందర, తిలోత్తమ, మనోరమ, యమున, రాధ, లోపాముద్ర, శతరూప.... ఇలా మరో నూర్గురు పురాణ మహిళలను గూర్చి చెప్పుకోవచ్చు. పురాణ సందేశాలన్నీ పుక్కిట పట్టవచ్చు. సార్వకాలీన సత్యాల్ని అనుసరించవచ్చు. అయితే పురాణ మహిళాధ్యయనం వలన తెలుస్తున్న దేమిటి? వారు సత్యసంధులు. స్వేచ్ఛాభిప్రాయాలు ప్రకటిస్తారు. రాజీపడి జీవిస్తారు. ప్రేమను పంచుతారు. అన్యాయాన్ని ఎదిరిస్తారు, పురుషునితో పాటు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(4), April 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India



Cover Page

DOI: http://ijmer.in.doi./2022/11.04.61-148

సమానంగా వ్యవహరిస్తారు.

జ్ఞానరసమై పారుతారు. మాతృ మాధుర్యాన్నందిస్తారు. జనహితం కొరకు, దేశహితం కొరకు త్యాగం చేస్తారు. శక్తిని మేల్కొలుపుతారు, జ్ఞానజ్యోతిని వెలిగిస్తారు.

ఆధునిక భారతీయ మహిళా ప్రస్థానంలో పాథేయాలుగా పురాణ మహిళలందరు నిలిచారు. ఒక్కొక్కరి స్పర్శ ఒక్కొక్కరిలో ఉంది. అందరి స్పర్శ ఒక్కరిలోనూ ఉంది. దారులు వేరైనా గమ్యం ఒక్కటే. ఇది అఖండ మహిళా సాంస్కృతిక చైతన్యధార. ఈ ధార పురాణాల్లో ఒకటైన భాగవతంలో మరీ ప్రధానంగా ప్రవహించింది. భారతంపై ప్రసరించింది. రామాయణంలోను రవళించింది.

ఇలా ఎందరో మహిళలు భారతీయ మహిళల జీవితాలలో పెనవేసుకున్నారు. వీరిలో కొందరు భారతాది గ్రంథాల్లోను, అన్య పురాణాల్లోను వచ్చారు. ఇక్కడ ప్రకరణం మేరకు మాత్రమే పరామర్శించే అవకాశం కల్గింది.


"మాతాచ పార్వతీదేవి - పితాదేవో మహేశ్వరః ।
బాంధవాః శివభక్తశ్చ - స్వదేశో భువనత్రయమ్ ॥ - అన్నపూర్ణ స్తోత్రమ్

శక్తి ప్రవాహిణిమైన పార్వతి దుర్గాంశ ద్వారా భారతీయ మహిళలోకి ప్రవేశించింది. అందువల్ల ఆమె ఇప్పుడు దుర్గావాహిని రూపయై భారతీయ మహిళకు శక్తిని ప్రసాదిస్తున్నది. పరాశక్తిగా విరాజిల్లుతున్నది.

ఆధార గ్రంథాలు :

1. భగవద్గీత
2. శ్రీమద్ రామాయణం - మహాభారతం
3. www.worldcut.org
4. మనుస్మృతి
5. ఆంధ్ర మహాభారతం
6. వేద, పురాణ కథలు
7. మహాభారత మహిళా దర్శనాలు
8. రామాయణ సంబంధ పుస్తకాలు
9. www.freegurukul.org
10. భారతజ్ఞానం

# కె.వి.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాల (స్వ). కర్నూలు




తెలుగు అధ్యయనశాఖ & విజయగంగ అకాడమీ, విజయవాడ
వారి సంయుక్త ఆధ్వర్యంలో

## అంతర్జాల అంతర్జాతీయ సదస్సు

**అంశం : అంతర్జాతీయ తెలుగు మహిళా చైతన్య వికాసము**

4 - 5 శుక్ర, శనివారములు, మార్చి 2022

## ధ్రువీకరణ పత్రం

శ్రీ / శ్రీమతి / కుమారి / ఆచార్య / డా॥ ................................................

................................................ గారు కె.వి.ఆర్.ప్రభుత్వ మహిళా కళాశాల(స్వ), కర్నూలు.

మరియు విజయగంగ అకాడమీ, విజయవాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల అంతర్జాతీయ.

అంతర్జాల సదస్సులో పాల్గొని ................................................

అనే అంశంపై కీలకోపన్యాసం/ప్రధానోపన్యాసం/సభాధ్యక్షులు/సమన్వయకర్త/పత్రసమర్పణ చేశారు.

| | | |
|---|---|---|
| డా॥ బాశెట్టి లత<br>కార్యనిర్వాహకులు<br>కె.వి.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాల (స్వ)<br>కర్నూలు | శ్రీ ఉన్నవ గణేష్<br>కార్యనిర్వాహకులు<br>విజయగంగ అకాడమీ వ్యవస్థాపకులు<br>విజయవాడ | డా॥ ఇందిరా శాంతి<br>ప్రిన్సిపాల్<br>కె.వి.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాల (స్వ)<br>కర్నూలు |

